
## సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తాటా తీస్తా : అశోక్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త) :** సిఎం రేవంత్‌రెడ్డి గురించి నోటికి వచ్చినట్లు మాట్లాడితే తాటా తీస్తామని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు లింగారెడ్డిగూడ అశోక్ హెచ్చరించారు. మొన్న జరిగిన షాద్‌నగర్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆ పార్టీ నాయకుడు రాజావరప్రసాద్ ప్రసంగిస్తూ తెలంగాణ కేసీఆర్ జోలికి వస్తే చీల్చి పోగులు పెడతాం అంటూ రేవంత్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విషయమై బుధవారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు లింగారెడ్డిగూడ అశోక్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే కాంగ్రెస్ పార్టీ నాయకులు సరియైన బుద్ధి చెపుతారని ఆయన హెచ్చరించారు. వాపును చూసి బలుపుగా అనుకుంటున్న రాజవరప్రసాద్ తన స్థాయికి తగ్గట్టుగా మాట్లాడాలని ఆయన హితబోద చేశారు. ఏదో తమ అగ్రనాయకుల మెప్పు కోసం నోటికివచ్చినట్లు వాగి ఎవరీ మీద అంటే వారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెపుబుతారని జాగ్రత్తగా మసులుకోవాలని ఆయన సూచించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## మొక్కలకు సక్రమంగా నీటిని అందించాలి: ఎంపిపి



**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** వేసవికాలం దృష్ట్యా మొక్కలకు నీటిని సక్రమంగా అందిం చాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవు షాపూర్‌లో బుధవారం ఆయన హరితహారం నర్సరీ, పల్లెప్రకృతి వనాలను సందర్శించి నిర్వహణపై ఆరా తీశారు. పల్లెప్రకృతి వనంలో చెట్లు ఎండిపోయి ఆహ్లాద వాతావరణం లోపించిందని, నర్సరీలో గడ్డి పెరిగిపోయిందని తొలగించాలని సూచించారు. ప్రజలకు పారిశుద్యంపై అవగాహన కల్పించి ప్రతిఇంటి వద్ద 10 మొక్కలు నాటించి గ్రామంలో కాలుష్యాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని ఎంపిపి సూచించారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, తదితరులు

## రెవెన్యూ అధికారులతో సమీక్షించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములను గుర్తించి గూగుల్ మ్యాప్ తయారు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఆర్డీఓలు,తహసీల్దార్లతో కలెక్టర్ మాట్లాడుతూ సీలింగ్‌లో ఉన్న భూములు అన్ని అన్నింటికి ధరణిలో క్రయవిక్రయాలు జరగకుండ చూడాలని అన్నారు. కోర్టుకేసులు పెండింగ్‌లో ఉన్న వాటిని కౌంటర్ ఫైల్ చేయమని తహసీల్దార్లను ఆదేశించారు. హౌజింగ్ బోర్డు ల్యాండ్‌లను కాపాడాల్సిందిగ కలెక్టర్ సూచించారు. ఖాళీగ ఉన్న భూముల గూగుల్ మ్యాప్ తయారు చేయాలని సూచించారు. ఓఆర్‌ఆర్ చుట్టూ ఇండస్ట్రీరియల్ పార్కు స్థాపించటానికి గవర్నమెంట్ పార్సిల్ గుర్తించామన్నారు. మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న టిఎస్ బిపాస్ ధరఖాస్తులను పరిశీలించి పంపాలని కోరారు. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్డీఓ శ్యాంప్రకాశ్, జిల్లా అధికారి, తహసీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్

### సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**తాండూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాం దూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామ చేశారు. తన రాజీనామ లేఖను పార్టీ అధినేత కేసీఆర్‌కు పంపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం కోస్గిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునితారెడ్డి, ఎమ్మెల్యేలు మనోహార్‌రెడ్డి, రామ్మోహాన్‌రెడ్డిల సమక్షంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## లక్ష్మీనరసింహస్వామి అఖండజ్యోతి యాత్రను జయప్రదం చేయండి



లక్ష్మీనరసింహస్వామి అఖండజ్యోతియాత్ర పత్రాన్ని అందజేస్తున్న వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీలక్ష్మీనర్సింహ్మాస్వామి 30వ అఖండ జ్యోతి రథయాత్రను జయప్రదం చేసేందుకు సహకరించాలని యాత్ర చైర్మన్ సత్తి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మారం లక్ష్మారెడ్డిలు కోరారు. మార్చి 8వ తేదీన హైదరాబాద్ బర్కత్‌పురలోని యాదగిరి భవన్ నుంచి యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి రథయాత్ర ప్రారంభం కానుందని మార్చి 9న సాయంత్రం 7 గంటలకు ఘట్‌కేసర్ శివారెడ్డిగూడకు చేరుకుంటుందని 10న ఉదయం దండ్లగడ్డ శ్రీ ప్రసన్నవీరాంజనేయ-మల్లికార్జునస్వామి దేవాలయం నుంచి యాత్ర బయలుదేరి అంబేద్కర్ చౌరస్తా ఎదులాబాద్ రోడ్డు మీదుగా వెళ్తుందని తెలిపారు. 11వ తేదీన రథయాత్ర యాదగిరిగుట్టకు చేరుకుంటుందని యాత్ర సందర్భంగా నిర్వహణ కమిటీ అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సమావేశం అయ్యిందని వారు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి రథయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రథయాత్ర కోశాధికారి గణపతి, ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

### - స్నేహితురాలికి తీవ్రగాయాలు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

శామీర్‌పేటలో రాజీవ్‌రహదారిన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓయు వకుడు మృతిచెందగ, అతని స్నేహితురాలు తీవ్ర గాయాలకు గుంయ్యారు. బుధవారం శామీర్‌పేటలో ఈ రోడ్డు ప్రమాద సంఘటన జరిగింది. పాలవ్యాన్ అతివేగంగ వస్తూ స్కూటీని వెనక నుంచి ఢీకొనటంతో ప్రమాదం జరిగింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఈస్ట్ మారెడ్‌పల్లికి చెందిన లింగప్ప అలియాస్ విక్కి (24), పికెట్‌కు చెందిన తన స్నేహితురాలు వైష్ణవితో కలిసి స్కూటీపై శామీర్‌పేటలోని పెద్ద చెరువు కట్టమైసమ్మ ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. తిరుగు ప్రయాణంలో శామీర్‌పేట నుంచి నగరం వైపునకు వారు స్కూటీపై వెళ్తుండగ శామీర్‌పేట దర్గా చౌరస్తా వద్ద చేరుకోగానే పాలవ్యాన్ డ్రైవర్ అజాగ్రత్తగ అతివేగంగ నిర్లక్ష్యంగ నడుపుతూ పాలవ్యాన్ స్కూటీని వెనకాల నుంచి ఢీకొనటంతో లింగప్ప, వైష్ణవిలు కిందపడిపోగా, లింగప్ప తలపైనుంచి పాల వ్యాన్ వెళ్లటంతో ఆయన తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందారు. వైష్ణవికి తీవ్రగా యాలు కావటంతో వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి 108అంబులెన్స్‌లో తరలించారు. లింగప్ప మృతిచెందటంతో పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి మృతదేహాన్ని పోలీసులు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## అసంపూర్తిలో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఎంపిల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా ఎంపి ల్యాడ్స్ నిధులతో నియోజకవర్గాల్లో చేపట్టిన పనులలో అసంపూర్తిలో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికా రులను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి మీటింగ్ హాల్‌లో ఎంపి ల్యాడ్స్ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో (సిడిపి,ఎంపి,ఎస్‌డిఎఫ్,సిబిఎఫ్) చేపట్టిన పనుల పురోగతిపై జిల్లా ప్రణాళిక అధికారి మోహన్‌రావుతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగ అన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పనులు ఎక్కడ కూడ పెండింగ్‌లో లేకుండ చూడాలన్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో పనులను చేపట్టాలని కలెక్టర్ అన్నారు. జిల్లా నియోజకవర్గ అభివృద్ధి నిధులు (సిడిఎఫ్), పార్లమెంట్ ప్రాంత అభివృద్ధి నిధులు (ఎంపి ల్యాడ్స్), సిబిఎఫ్, ఎస్‌డిఎఫ్‌కు సంబంధించి జిల్లాలోని రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్, అటవీశాఖ, జిల్లా అభివృద్ధి నిధులు, డిడబ్ల్యుఓ, డిఆర్‌డిఎ, ఇరిగేషన్, జిహెచ్‌ఎంసి, వాటర్‌వర్క్స్, మున్సిపల్ కమిషనర్లు ఎంపి డిఓలు, అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ అధికారులు అందరు సమన్వయంతో పనిచేయాలని అపుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఎంపి ల్యాడ్స్ నిధులతో చేపట్టిన అసంపూర్తిలో ఉన్న అభివృద్ధి పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగ అధికారులతో పనుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్ని పనులు పెండింగ్‌లో ఉన్నవి, రద్దు ఎన్ని అయి నవి అంటూ కలెక్టర్ ఆరా తీశారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకునే దిశగ అధికారులు కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులకు సంబంధించి యూటిలైజేషన్ సర్టిఫికెట్‌లను సిపిఓకు పంపారు. అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయటానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త:** ఎదులాబాద్‌లోని రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణు గోపాల స్వామి దేవస్థా నంలో బ్రహ్మోత్స వాలు ఘనంగా ప్రారంభ మ య్యాయి. ఆలయ ధర్మక ర్తలు అం బారీపేట అప్పలా చార్యులు, రాంప్రసాద్, వరద రాజుల ఆధ్వర్యంలో ఉత్స వాలకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని మామిడి తోరణాలు, వివిధ రకాల పూలతో అలం కరించారు.



శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

బుధవారం సేవాకా లము, ప్రాభోధకీ ఆరగింపు, తీర్థ ప్రసాదంగోష్టి, మంటప ప్రాకా రసేవ, దివ్యప్రబంధ పారాయణం, 22న సేవాకాలం, ప్రాభోధకి ఆరగిం పు, మంటప ప్రాకార సేవ, వైకుంఠోత్సవం (పరమ పదోత్సవం) ఆరగిం పు, 23నఉదయం 11 గంటలకు శ్రీస్వామి వారి తిరుకళ్యాణోత్సవం, ఊరేగింపు, 24న సేవా కాలం, ఆరగింపు, ప్రసాద గోష్ఠి, సాయంత్రం 6 గంటలకు స్వామి వారి విమాన రథోత్సవం, 25న చక్రతీర్థ స్నానము, ఆరగింపు తదితరులు పూజా కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు పాల్గొనాలని ధర్మకర్తలు కోరారు.

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి భారీ కట్టడాన్ని కూల్చివేస్తారా..?

**మేడ్చల్, ఫిబ్రవరి 21. ప్రభాతవార్త :** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి చెందిన బారీ కట్టడాన్ని కూల్చివేస్తున్నారనే వార్త బుధవారం మేడ్చల్‌లో సంచలనం రేకెత్తించింది. పట్టణంలోని 44వ జాతీయ రహదారికి ఆనుకుని ఏడు గుళ్ల పక్కన ఎమ్మెల్యే మల్లారెడ్డి తనయుడు, బిఆర్‌ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి గత కొంత కాలంగా సుమారు 1500 గజాల స్థలంలో ఒక బారీ వాణిజ్య సముదాయాన్ని నిర్మిస్తున్నాడు. కాగా ఆ నిర్మాణంలో ఏవో లొసు గులున్నాయని దానికి సక్రమమైన అనుమతులు లేవని, అక్కడ మొదట చిన్న కుంట ఉండేదని ఇలా పలు రకాల అనుమానాలతో స్థానిక ప్రజలు, నాయకులు గుసగుస లాడుతున్నారు. మంత్రిగా మల్లారెడ్డి ఉన్నప్పుడు దానికి ఏవో అనుమతులు తీసుకుని తన ఇస్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారనె అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ ఓటమి పాలై కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి మల్లారెడ్డిల మద్యన సయోద్య లేక అప్పట్లో మల్లారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర పదజాలంతో దుర్భాషలాడడమే కాకుండా అతను ఎన్నికల్లో గెలువడని, కాంగ్రెస్ పార్టీ చితికిల పడుబోతున్నదని విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. మంగళవారంమాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డికి చెందిన కుత్బుల్లాపూర్ దుండిగల్ ప్రాంతంలోని ఎమ్మెల్లార్ ఐటి కళాశాలలో అక్రమ నిర్మాణాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆ ప్రాంతాన్ని సందర్శించి సంబంధిత అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో మేడ్చల్‌లో కూడ మల్లారెడ్డికి చెందిన అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, ఇక్కడికి కూడ హెచ్‌ఎండిఎ అధికారులు బుధ వారం వచ్చి నిర్మాణాలు కూల్చివేస్తారని పుకార్లు షికార్లు చేసాయి. దీంతో ఉదయం నుండే ఎమ్మెల్యే తనయుడు మహేదర్‌రెడ్డితో పాటు ఎంపిపి భర్త రాజమల్లారెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటికి చెందిన పలువురు కౌన్సిలర్లు, యువ బిఆర్‌ఎస్ నాయకులు అక్కడికి చేరుకుని నిరీక్షించారు. కూల్చి వేస్తున్నారనే వార్త పట్టణంలో దావణంలా వ్యాపించడంతో అందరూ ఈ విషయంపై చర్చించుకుంటూ ఏమి జరుగుతుందోనని ఆసక్తిగా ఎదురు చూసారు. ఈ విషయాలు తెలుసుకున్న ప్రజలు, ఇతర పార్టీల నాయ కులతో పాటు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కడి నుంచి వెళుతూ గమనించారు. ఏమిజరుగుతుందోనని మీడియా కూడ అక్కడికి చేరుకుని నిరీక్షించినా అధికారులెవరూ అ ప్రాంతానికి రాకపోవడంతో చివరికి అక్కడి నుండి అందరూ వెళ్లిపోయారు. తమకు పూర్తి అనుమతులు ఉన్నాయని, తమది అక్రమ కట్టడం కాదని మహేందర్‌రెడ్డి పేర్కొనగా, మాజీ మంత్రి తన పలుకుబడితో అధికారులెవరు రాకుండా ఆపారని కొందరు, ఇది ఒట్టి పుకారేనని మరి కొందరు అక్కడ చర్చించుకోవడం గమనార్హం.

## ఇంటర్, టెన్త్ పరీక్షలకు పకడ్బంధీగా ఏర్పాట్లు

### జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తన చాంబర్‌లో అధికారుల సమావేశం నిర్వహించి సమీక్షించిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

ఇంటర్, టెన్త్ 2024 పరీక్షలకు పకడ్బంధీగ అన్ని ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఇంటర్,టెన్త్ పరీక్షల ఏర్పాట్లపై డిఐఓ కిషన్, డిఇఓ విజయకుమారిలతో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటర్, టెన్త్ పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇంటర్, టెన్త్ 2024 పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిం చాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో తమ విధులు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్‌కు సంబంధించి 139పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 65,965మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 65,495మంది పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుంచి మార్చి 19వరకు ఇంటర్ పరీక్షలకు జరుగనున్నట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ పరీక్షలు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం వారికి పరీక్షలు మధ్యాహ్నం 2నుంచి 5గంటల వరకు జరుగుతాయన్నారు. ఇక పదవతరగతి పరీక్షలు మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వరకు జరుగుతాయన్నారు. టెన్త్ పరీక్షల కోసం 231పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగ రెగ్యులర్ విద్యార్థులు 46,834మంది, ప్రైవేట్ విద్యార్థులు 572మంది పరీక్షలు రాయనున్నట్లు మొత్తం 47,406మంది పరీక్షలు రాయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలు కల్పించాలన్నారు. స్ట్రాంగ్‌రూమ్‌ల నుంచి పరీక్షా కేంద్రాలకు పరీక్షా పత్రాలు, ఆ తరువాత జవాబు పత్రాలు మెటీరియల్ తరలించటంలో అప్రమత్తంగ వ్యవరించాలని అధికారులకు సూచించా రు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల కోసం బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులకు సూచించారు. నిబంధనల ప్రకారం పరీక్షలు జరిగేలా అధికారులు చూడాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో డిఇఓ, డిఐఓలతో పాటు జిల్లా అధికారులు, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్వాక్రా భవనం నిర్మాణం కోసమే పెద్డు తొలగింపు

### చించల్‌పేట్‌లోని యువకులను ఎవరిని బెదిరించ లేదు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారు

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి

**చేవెళ్ళ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త** చించల్‌పేట్ గ్రామానికి ద్వాక్రా భవనం మం జూరైందని, ద్వాక్రా భనవం నిర్మాణానికి గతంలోనే శిలాఫలకం వేశామని, వినాయక మండపం కోసం వేసిన షేడ్డును తొలగించి ద్వాక్రా భవనం నిర్మాణం చేపడు తున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాద య్య వెల్లడించారు. బుదవవారం చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ చించట్‌పేట్‌లోని యువకులను ఎవరిని బేదిరించలేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తు లేని పోతే అరోపణలు చేస్తున్నారన్నారు. చించల్‌పేట్ గ్రామ పంచాయతీ ప్రభుత్వం నూతనంగా ద్వాక్రా భననం నిర్మాణానికి ప్రభుత్వం 20 లక్షల రూపాయలను మంజూరు చేసిందన్నారు. ద్వాక్రా భవనం నిర్మాణానికి గతంలో శిలఫలకంను వేశామని, పక్కన ఉన్న కొందరు శిలఫలకంను తీసుకువెళ్లి దాచి పెట్టారని, శిలాఫకంను దొంగిలించిన వారిపై పోలీసులు కెసు కూడ నమోదు చేశారన్నారు. ద్వాక్రా భవనం నిర్మించే స్దలంలో కొందరు యువకులు టెంప రరీగా వినాయక మండపం వెసుకుంటామని, టెంపరరిగా షేడ్డును వెసుకున్నా రన్నారు.ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ద్వాక్రా భవనం నిర్మాణం చేపడుదా మని టెంపరరీగా వెసిన షేడ్డును తోలగిస్తున్నామన్నారు. గ్రామ ప్రజలకు అందుబా టులో ఉండేందుకు మాత్రమే ద్వాక్రా భవనం నిర్మాణం పనులు చేపడుతున్నా మన్నారు. గ్రామానికి చేందిన యువకులను బెదిరింపులకు పాల్పడుతన్నారని చేస్తున్న అరోపణల్లో వాస్తవం లేదన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే స్దలం లోనే ద్వాక్రా భనవం నిర్మిస్తున్నామన్నారు. ఓట్లు వేయలేదని కారణంతోనే షేడ్డును తోలగిస్తున్నారని చేస్తున్న ఆరోపణలను ఖండించారు. రాజకీయంగా తనను ఎదు ర్కోనలేక లేనిపోని అరోపణలు చేస్తున్నారన్నారు. గ్రామం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్న తనపైలేని పోని అరోపణలు చేయడం సరికాదన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపితో బిఆర్‌ఎస్ పొత్తు ప్రసక్తే లేదు

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

బిజెపి సిద్ధాంతాలతో ఉన్న జాతీయ పార్టీ అని, పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌తో పొత్తు ఉండే ప్రసక్తే లేదని, ఈ నెల 24న మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజ కవర్గంలో బిజెపి విజయ సంకల్ప బస్సుయాత్ర ప్రారంభం అవుతుందని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ కోరారు. బుధవారం మేడ్చల్ జిల్లా బిజెపి అర్బన్ పార్టీ కార్యాలయంలో జిల్లా విలేకరుల సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మూడవ సారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టనుందని, మూడోసారి నరేంద్రమోదీ ప్రధాని కానున్నారని స్పష్టం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు మరో సారి బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టనుందని అన్నారు. కొందరు బిఆర్‌ఎస్ నాయకులు పనికట్టుకుని బిజెపితో బిఆర్‌ఎస్ పొత్తు ఉంటుందని పేర్కొంటున్నారని దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు, ఇది కేవలం బిఆర్‌ఎస్ నాయకుల పుకార్లు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం దీవాళతీయించిందని ఆయన విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే బిజెపితో బిఆర్‌ఎస్ పొత్తు ఉంటుందని అంటున్నారని, వారి స్వార్థం కోసం మాత్రమే మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో కోటి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం పదేళ్లలో చేపట్టిన అభివృద్దిని, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయటానికి బిజెపి విజయ సంకల్ప బస్సు యాత్ర తెలంగాణలో ప్రారంభమైందని వీరేందర్‌గౌడ్ అన్నారు. బిజెపి విజయ సంకల్ప బస్సు యాత్ర కోసం రాష్ట్రంలో ఐదు క్లస్టర్స్‌గా ఏర్పాటు చేసి నిర్వహిస్తుందని, బాగ్యలక్ష్మి క్లస్టర్ కింద మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఉందని దీనిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు మల్కాజ్‌గిరి, మేడ్చల్, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఎల్‌బి నగర్, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. అయితే యాదాద్రి,భువనగిరి జిల్లాలో బస్సు యాత్ర కొనసాగుతుందని, పూర్తి చేసుకుని ఈ నెల 24న మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఉప్పల్ నియోజకవర్గంలో ప్రవేశించి బస్సు యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. ఉప్పల్,ఎల్‌బినగర్, మల్కాజ్‌గిరి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లిలో పూర్తి చేసుకుని అక్కడి నుంచి సనత్‌నగర్‌లో చేరి ఈ నెల 27న కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఆ బస్సు యాత్ర జరిగి పూర్తి చేసుకుని సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కొనసాగుతుందన్నారు. బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలని వీరేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షులు పన్నాల హరీశ్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి ఎక్కువ సీట్లను బిజెపి కైవసం చేసుకోవటానికి బిజెపి విజయ సంకల్ప బస్సుయాత్రను నిర్వహిస్తుందని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించటానికి మూడోసారి ప్రధానిగా నరేంద్రమోదీని చేయటానికి ప్రజలు ఆసక్తిని చూపుతున్నారన్నారు. ప్రశ్నించే గొంతుగా మల్కాజ్‌గిరిలో ఎంపిగా ప్రస్తుత సిఎం ఎ.రేవంత్‌రెడ్డిని గెలిపిస్తే ఇక్కడ అభివృద్ధి చేసిందేమి లేదని, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లోని 7అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గెలిచారని, కాంగ్రెస్ ఒక్క ఎమ్మెల్యేను గెలిపించుకోలేదని ఆయన విమర్శించారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల భూకబ్జాలపై ఎలాంటి విచారణకు సిఎంగా రేవంత్‌రెడ్డి ఆదేశించలేకపోయారని, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్నట్లు భావిస్తున్నారని ఆయన అన్నారు. కొందరు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను వాటా పుచ్చుకుని కాంగ్రెస్‌లో చేర్చుకోవటానికి చూస్తున్నట్లు ఆయన విమర్శించారు. బిజెపితో బిఆర్‌ఎస్ పొత్తు ఉండదని, కేవలం పుకార్లు మాత్రమేనని పన్నాల హరీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. బిజెపి విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయటానికి బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వారితో పాటు మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి కన్వీనర్ ఆర్‌కె శ్రీనివాస్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ విజిత్‌వర్మ, జిల్లా కార్యదర్శి పప్పుపటేల్, డివిజన్ ప్రసిడెంట్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిజెపి అర్బన్ కార్యాలయంలో జిల్లా విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్, జిల్లా అర్బన్ అధ్యక్షులు పన్నాల హరీశ్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు

